క్లుప్తంగా

పరమాచార్యులకు స్వరార్చన



విజయవాడ కల్చరల్: ఆధ్యాత్మిక వైభవానికి పూర్వవైభవం తీసుకొచ్చిన పరమాచార్యులకు చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి ఆరాధాన ఉత్సవాలు రామాయణానవాహ్నిక జ్ఞాన యజ్ఞ ట్రస్ట్, శ్రీ మద్భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యాన లబ్బీపేట శ్రీ శారద చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న చంద్రశేఖరేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు మూడో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి వచ్చిన 150 మంది వాయిద్య కళాకారులు త్యాగరాజ స్వామి రచించిన ఘనరాగ కృతుల గోష్ఠిగానం అద్భుతంగా సాగింది. చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి బోధనలు జాతికి శిరోధార్యమని వారి సేవలను నిరంతరం ఆచరించుకోవాలని శ్రీ రామాయణ వాహ్నిక జ్ఞానయజ్ఞ ట్రస్ట్ వ్యవస్థాపకుడు విష్ణుభొట్ల ఆంజనేయ చయనులు సూచించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కరెడ్ల సుందర శర్మ, వైదిక సలహాదారుడు మద్దులపల్లి దత్తాత్రేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



పాయకాపురం(విజయవాడరూరల్): అనారోగ్యంతో మృతి చెందిన దువ్వ రాము(48) కుటుంబానికి 61వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ. 10 వేలను సోమవారం అందజేశారు. మిగిలిన మొత్తం త్వరలోనే బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉమ్మడి వెంకట్రావ్, సచివాలయాల కన్వీనర్స్ నాగిరెడ్డి, మధు, రామరాజు, వెంకటేశ్వరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ



మధురానగర్(విజయవాడసెంట్రల్): అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో సోమవారం ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శ్రీ ధర్మపరిషత్ మహాసంస్థానమ్ ఆధ్వర్యాన సహస్ర దీపాలంకరణ సేవ జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించి పూజలు చేశారు. అలాగే లక్ష్మీ నారాయణలకు ప్రీతికరమైన శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. కార్యక్రమాలను పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమ సుందర వరప్రసాద్ పర్యవేక్షించారు.

ముస్లిం మైనార్టీలు కలిసి మెలిసి ఉండాలి



పాయకాపురం(విజయవాడరూరల్): రాజకీయ పార్టీలకు అతీతంగా ముస్లిం మైనార్టీలు కలిసి మెలిసి ఉండాలని ఆజాద్ ముస్లిం కమిటీ(ఏఎంసీ) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా అన్నారు. 61వ డివిజన్ శాంతినగర్ కబరస్తాన్ వద్ద సోమవారం కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎండీ ఇస్మాయిల్‌ను విజయవాడ నగర ప్రధాన కార్యదర్శిగా, 60వ డివిజన్ ఆజాద్ ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా ఎండీ సలీమ్‌ను నియమించి వారికి నియామక పత్రాలను అందజేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు సయ్యద్ మస్తాన్‌షరీఫ్, షేక్ మస్తాన్, 61, 11వ డివిజన్ల అధ్యక్షులు ఎండీ రఫీ, అబ్దుల్‌రహీం, 62వ డివిజన్ ప్రతినిధి షేక్ కరీముల్లా, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతీ సమేత రామలింగేశ్వస్వామివారి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం, 8 గంటలకు ఏకాదశ రుద్రాభిషేకం చేసి విశేషంగా అలంకరించారు. ఆలయ ప్రధాన పూజారి గూడూరు రామలింగ విద్యాసాగర్ ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 7 గంటలకు ప్రత్యేక హారతులు ఇచ్చారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు. కాగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు శ్రీ మహానందీశ్వరస్వామివారికి అభిషేకం చేస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.గంగాధరరావు తెలిపారు.

సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో సంక్షేమ విప్లవం

ఎమ్మెల్యే మల్లాది విష్ణు



పింఛన్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ

మధురానగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో సంక్షేమ విప్లవం జరుగుతోందని ఏపీ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం ఒకటి, 23, 24, 25, 26 డివిజన్‌లకు సంబంధించి నూతన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, ఆయా డివిజన్‌ల కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జీలతో కలిసి పింఛన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్‌లు అందిస్తున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వంలోనూ లేని విధంగా అర్హత కలిగిన వారిని వలంటీర్‌లు గుర్తించి పింఛన్ మంజూరు చేయించడంతో పాటు వారి గడప వద్దనే ఠంచన్‌గా ఒకటోతేదీ తెల్లవారుజామునే పింఛన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో అవ్వాతాతల మోములో చిరునవ్వులు వెల్లివిరిశాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉద్దంటి సునీత, కుక్కల అనిత, కొంగితల లక్ష్మీపతి, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జీలు అంగిరేకుల నాగేశ్వరరావు, కె.నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో రోడ్ల విస్తరణకు నోటిఫికేషన్

పటమట(విజయవాడతూర్పు): రోజు రోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి వీఎంసీ రోడ్ల విస్తరణకు కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఏలూరురోడ్డు(కార్ల్‌మార్క్స్‌రోడ్డు)తోపాటు మరో మూడు రోడ్ల విస్తరణకు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ ఆదేశాలతో వీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం ముఖ్య అధికారి, టీడీఆర్(ట్రాన్స్‌ఫర్ డెవలప్‌మెంట్ రైట్స్) స్క్రూటినీ కమిటీ కన్వీనర్ జీవీజీఎస్‌వీ ప్రసాద్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. కార్ల్‌మార్క్స్ రోడ్డులో పోలీస్ కంట్రోల్ రూం నుంచి గుణదల పడవల రేవు వరకు 100 అడుగులు, పడవల రేవు నుంచి రామవరప్పాడు రింగ్‌వరకు 120 అడుగుల రోడ్డు విస్తరణ చేస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కార్ల్‌మార్క్స్ రోడ్డు నుంచి గుణదల ఈఎస్ఐ ఆస్పత్రి రోడ్డు, పుల్లేటి కాల్వరోడ్డు వరకు 80 అడుగుల విస్తరణ, క్రీస్తురాజపురం నుంచి సాయి మెస్ వరకు 80 అడుగుల రోడ్డుగా, సాయిమెస్ నుంచి పీబీ సిద్ధార్థ కళాశాల వరకు 80 అడుగుల రోడ్డు విస్తరణ చేస్తున్నట్లు నోటిఫికేషన్ ఇచ్చారు. రమేష్ ఆస్పత్రి సిగ్నల్ నుంచి గురునానక్‌నగర్, ఆటోనగర్ వరకు 80 అడుగుల రోడ్డు విస్తరిస్తున్నట్లు నోటిఫికేషన్ ప్రకటించారు. ఆయా రోడ్ల విస్తరణకు ఈ నెల 15వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని, వీటిని వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని టౌన్‌ప్లానింగ్ విభాగంలో సమర్పించవచ్చని ఆయన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వీఎంసీ కార్యాలయంలోని నోటీస్‌బోర్డులో, వీఎంసీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని తెలిపారు.

దక్షిణ భారత టీటీ పోటీలకు పీబీ సిద్ధార్థ విద్యార్థులు



కేయూ టేబుల్‌టెన్నిస్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

విజయవాడ స్పోర్ట్స్: దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాలకు టేబుల్ టెన్నిస్ పురుషుల పోటీలకు ప్రాతినిధ్యం వహించే కృష్ణా యూనివర్సిటీ జట్టులో తమ కళాశాల విద్యార్థులు కె.చరణ్‌తేజ, బి.వి.మల్లికార్జునరోహిత్, ఎ.గోవింద్ ఎంపికైనట్లు పీబీ సిద్ధార్థఆర్ట్స్, సైన్స్ కాలేజీ వ్యాయామ అధ్యాపకులు ఎ.చినబాబు తెలిపారు. విజయవాడలోని సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఇటీవల జరిగిన కృష్ణా వర్సిటీ అంతర కళాశాలల పోటీల్లో తమ కాలేజీ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. పోటీల అనంతరం జరిగిన వర్సిటీ జట్టు ఎంపికలో ముగ్గురు విద్యార్థులు అత్యంత క్రీడా నైపుణ్యం ప్రదర్శించినట్లు తెలిపారు. ఫిబ్రవరి ఒకటి నుంచి నాలుగో తేదీ వరకు తమిళనాడులోని అంబేడ్కర్ లా యూనివర్సిటీలో జరిగే దక్షిణ భారత పోటీల్లో జట్టు పాల్గొంటుందన్నారు. ఎంపికైన క్రీడాకారులను సోమవారం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల కాలేజీ ప్రాంగణంలో అభినందించారు.

33వ డివిజన్‌లో పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు



సత్యనారాయణపురంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ శర్వాణీమూర్తి

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో డివిజన్‌లోని ప్రజలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణీమూర్తి పేర్కొన్నారు. కార్మికుల సమ్మె ముగిసే వరకు డివిజన్‌లో తన సొంత నిధులతో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్‌లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సోమవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శర్వాణీమూర్తి మాట్లాడుతూ డివిజన్‌లో పరిశుభ్రత కోసం స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు. ఇంట్లోని వ్యర్థాలను రోడ్లు, సైడు కాలువల్లో పడేయకుండా పారిశుద్ధ్య వాహనం వచ్చినప్పుడు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వాహనం రాని పక్షంలో ఫోన్ నెంబర్ 9866085262 ద్వారా తెలియజేస్తే వాహనం పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.

33 మంది సీఐల బదిలీ

ఏలూరు టౌన్: ఏలూరు రేంజ్ పరిధిలో భారీగా పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల (సీఐ)లకు స్థానచలనం కలిగింది. 33 మంది సీఐలను బదిలీలు చేస్తూ ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పెద్ద ఎత్తున బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది. పలువురు సీఐలను విజయవాడ కమిషనరేట్‌కు పంపగా, ఎక్కువ మందిని వీఆర్‌లో పెడుతూ ఆదేశాలు ఇచ్చారు

సీఐ	ప్రస్తుతం	బదిలీ
కె.కిషోర్‌బాబు	కాకినాడ డీపీటీసీ	విజయవాడ కమిషనరేట్
తిప్పా గణేష్	తుని-2 టౌన్	విజయవాడ కమిషనరేట్
ఆర్.విజయకుమార్	బొమ్మూరు, తూర్పుగోదావరి	విజయవాడ కమిషనరేట్
ఎస్ఎస్ఎస్‌వీ నాగరాజు	తాడేపల్లిగూడెం	విజయవాడ కమిషనరేట్
బలుమూరి వెంకటేశ్వరరావు	జీలుగుమిల్లి	విజయవాడ కమిషనరేట్
కె.శివాజీ	వీఆర్, ఏలూరు జిల్లా	విజయవాడ కమిషనరేట్
ఎ.సుబ్రహ్మణ్యం	విజయవాడ-టూటౌన్	వీఆర్, ఏలూరు రేంజ్
పి.కృష్ణమోహన్	గుణదల, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
పెరవలి రామచంద్రరావు	విజయవాడ ట్రాఫిక్	వీఆర్, ఏలూరు రేంజ్
అబ్దుల్ సలామ్	ట్రాఫిక్-వన్‌టౌన్, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
బీబీ మురళీకృష్ణ	విజయవాడ ట్రాఫిక్	వీఆర్, ఏలూరు రేంజ్
వి.జానకిరామయ్య	విజయవాడ ట్రాఫిక్	వీఆర్, ఏలూరు రేంజ్
కేవీ కృష్ణకుమార్	ఎస్ఈబీ, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
పి.కృష్ణ	సీసీఎస్, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
పి.సత్యానందం	సైబర్‌క్రైమ్, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
బీహెచ్ వెంకటేశ్వర్లు	ఎస్ఆర్ పేట, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
ఎ.నాగమురళి	గవర్నర్‌పేట, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
ఎంవీ దుర్గారావు	కృష్ణలంక, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
కె.శ్రీనివాసరావు	నున్న, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
ఎం.సుధాకర్	ట్రాఫిక్-1, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
కె.క్రిస్టఫర్	ట్రాఫిక్-2, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
ఐడీ సువర్ణరాజు	ట్రాఫిక్-3, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
ఎం.రామ్‌కుమార్	సీసీఎస్, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
పి.శ్రీనివాసరావు	సీసీఎస్, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
జీవీ వినయ్‌మోహన్	పీసీఆర్, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
ఆర్.అంకబాబు	వీఆర్, విజయవాడ	వీఆర్, ఏలూరు రేంజ్
ఎ.మురళీకృష్ణ	సర్పవరం, కాకినాడ జిల్లా	విజయవాడ, కమిషనరేట్
కె.వాసవి	దిశ, విజయవాడ	దిశ, తూర్పు గోదావరి
జి.శ్రీనివాసయాదవ్	నరసాపురం పట్టణం	ఉయ్యూరు, కృష్ణా జిల్లా

మద్యం బాటిళ్లు స్వాధీనం

కంకిపాడు: అక్రమంగా మద్యం విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరిని కంకిపాడు పోలీసులు అదుపులోకి తీసుకుని, 40 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ కె.సుధాకర్ తెలిపిన కథనం మేరకు... మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలో పోలీసులు ఆదివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 40 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పాయకాపురం(విజయవాడరూరల్): లక్ష్మీనగర్ ఆర్చ్ రోడ్డులో ఆదివారం జరిగిన గొడవలో గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుకుంట్ల మాలకొండయ్య(42) అనే వ్యక్తి సోమవారం ఉదయం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఎల్‌బీఎస్ నగర్‌కు చెందిన మృతుడు మాలకొండయ్య ముఠాపని కార్మికుడు. స్నేహితుడు చెన్నుబోయిన వెంకటేశ్వర్లుతో కలిసి బైక్‌పై పైపులరోడ్డు నుంచి ఎల్‌బీఎస్ నగర్ వెళ్తున్నాడు. ఆ రోడ్డులో షామియాన షాపు వద్దకు వచ్చేసరికి బస్సు రివర్స్‌లో వెళ్తుండగా వెంకటేశ్వర్లు బైక్‌ను ఆపాడు. అదే సమయంలో బైక్ వెనుక కారులో వస్తున్న కంచర్ల సాయి, ఆత్మకూరి శివరాజు సైడు కోసం హారన్ మోగించారు. ఈ సందర్భంలో కారులో ఉన్న వారు బైక్‌పై ఉన్నవారితో గొడవపడ్డారు. గొడవలో మాలకొండయ్య తలకు తీవ్రగాయం అవడంతో అతన్ని చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మాలకొండయ్య మృతి చెందాడు. వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టకు తరలి రావాలి

మధురానగర్ (విజయవాడసెంట్రల్): విజయవాడలో ఈ నెల 19న జరగనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అంబేడ్కర్ అభిమానులు హాజరు కావాలని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ వింగ్ ఛైర్మన్ రెవరెండ్ డాక్టర్ బందెల దయానందం కోరారు. మధురానగర్‌లోని సంస్థ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. అహర్నిశలు దళితులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ వింగ్ కోఆర్డినేటర్ రెవరెండ్ కనపర్తి ప్రభాకర్, పశ్చిమ ఇన్‌చార్జి జి.జాన్సన్, తూర్పు ఇన్‌చార్జి ఎస్.డానియేల్, సెంట్రల్ ఇన్‌చార్జి డి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

13న బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విజయవాడ కల్చరల్: అమరావతి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13 వ తేది శనివారం సత్యనారాయణపురంలోని శిశు విద్యామందిరంలో బ్రాహ్మణ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లూరి దుర్గాసావిత్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిశు విద్యామందిరంలో మధ్యాహ్నం 3 గంటలకు పోటీలు జరుగుతాయని 18 సంవత్సరాలు నిండిన వారు పోటీల్లో పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9642906699 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఫిబ్రవరి 3 నుంచి మహిళా ఉత్సవ్



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించడానికి ఫిబ్రవరి 3 నుంచి 11వ తేదీ వరకు మధుచౌక్‌లోని మొగల్ ఎగ్జిబిషన్ హాల్లో మహిళా ఉత్సవ్-2024ను నిర్వహిస్తున్నామని జనశిక్షణ సంస్థాన్ చైర్‌పర్సన్ నాగళ్ల విద్యాకన్నా చెప్పారు. స్థానిక రావిచెట్టు సెంటర్‌లోని జనశిక్షణ సంస్థాన్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం జరిగింది. విద్యాకన్నా మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యాన నిరుద్యోగ యువతకు వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. శిక్షణ పొంది వారు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ కల్పించడానికి 1990 నుంచి ఏటా మహిళా ఉత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఉత్సవ్ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ ఉత్సవ్‌లో విక్రయాలు చేయాలనుకునే మహిళలు ఈ నెల 28వ తేదీలోపు మొగల్రాజపురం రావిచెట్టు సెంటర్‌లోని తమ సంస్థ కార్యాలయంలో నేరుగా సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హనుమాన్‌జంక్షన్ రూరల్: చెకుముకి సైన్స్ సంబరాలు పేరిట జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో బాపులపాడు మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రభుత్వ పాఠశాలల కేటగిరిలో ఆరుగొలను జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ప్రైవేట్ స్కూల్స్ కేటగిరిలో వీరవల్లి వాణి విద్యానికేతన్ విద్యార్థులు జిల్లా ప్రథమ బహుమతులు సొంతం చేసుకున్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన చెకుముకి క్విజ్ పోటీల్లో సత్తా చాటిన ఆరుగొలను జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు కె.లిఖిత, ఎస్.షేఖారాణి, కె.వాహినిలను ప్రధానోపాధ్యాయుడు టి.దుర్గాప్రసాద్, పాఠశాల సిబ్బంది సోమవారం అభినందించారు. ప్రైవేట్ పాఠశాల కేటగిరిలో జిల్లాస్థాయిలో మొదటిస్థానంలో నిల్చిన వీరవల్లి వాణి విద్యానికేతన్ విద్యార్థులు టి.శ్రీవైష్ణవి, ఎం.ఐశ్వర్య, ఎస్కే జలీలాలను పాఠశాల కరస్పాండెంట్ నందిగం రవికుమార్ అభినందించారు. ఈ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయుడు సీహెచ్ వినాయకరాజును ఆయన అభినందించారు. ఈ నెల 27, 28 తేదీల్లో విశాఖపట్టణంలో జరిగే రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు జిల్లా తరుపున ఆరుగొలను జెడ్పీ హైస్కూల్, వీరవల్లి వాణి విద్యానికేతన్ విద్యార్థులు హాజరుకానున్నారు.

యువతను ప్రోత్సహించడానికే 'ఆడుదాం ఆంధ్రా'



క్రీడాకారులకు క్రికెట్ కిట్‌లు అందజేస్తున్న కోఆప్షన్ సభ్యురాలు సుభాషిణి, సుందర్‌పాల్

మధురానగర్(విజయవాడసెంట్రల్): యువతలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడాకే 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని కో-ఆప్షన్ సభ్యురాలు గుండే సుభాషిణి అన్నారు. స్థానిక 32వ డివిజన్ అయోధ్యనగర్‌లో సోమవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా డివిజన్ స్థాయిలో గెలుపొంది మండల స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు క్రీడా పరికరాలు, టీషర్ట్‌లు, క్యాప్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జీ గుండే సుందర్‌పాల్, వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మండల స్థాయి పోటీల్లో కూడా సత్తాచాటి నగర ఖ్యాతిని ఇనుమడింపచేయాలని క్రీడాకారులకు సూచించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గొల్ల రంగారావు, ఆనంద్, అబ్రహం, రాబర్ట్, మేకతోటి రవి, లక్ష్మణ్, వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

గులాబీతోటలో..

27వ డివిజన్ గులాబీతోటలో సోమవారం ఆడుదాం ఆంధ్రా పోటీల్లో భాగంగా క్రీడాకారులకు క్రీడా పరికరాలు, టీషర్ట్‌లు, క్యాప్‌లు పంపిణీ చేశారు. వార్డు సచివాలయం కన్వీనర్ కొండాయగుంట రాము పాల్గొని క్రీడా పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు డాక్టర్ బ్రహ్మదేశం, వసంతకుమార్, తిరుపతిరావు, బాజీ తదితరులు పాల్గొన్నారు.



62వ డివిజన్‌లో కిట్లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్

62వ డివిజన్‌లో..

పాయకాపురం(విజయవాడరూరల్): స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా డివిజన్ స్థాయి నుంచి మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి అలంపూరు విజయ్‌కుమార్ సోమవారం టీషర్ట్‌లు, క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్ అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, స్థానిక నాయకుడు బోరా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వీఎంసీ స్పందనలో 19 అర్జీలు



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న వీఎంసీ అధికారులు

పటమట(విజయవాడతూర్పు): నగర ప్రజల సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 19 ఫిర్యాదులు వచ్చాయి. స్పందనలో ఇంజినీరింగ్ విభాగం-1, టౌన్ ప్లానింగ్-8, ఆర్.ఎఫ్.ఓ-1, ప్రజారోగ్యం విభాగంపై -1, పట్టణ సాధికారవిభాగం ప్రాజెక్ట్ అధికారికి- 4, ఎస్టేట్‌పై- 4 అర్జీలను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్(ప్రాజెక్ట్స్) కె.వి. సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకర్‌రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ ప్రసాద్, డెప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) వెంకటలక్ష్మి, పట్టణ సాధికార విభాగం అధికారి రోహిణి, ఉద్యానవన విభాగం అధికారి శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్(అమృత్) లత, అకౌంట్స్ అధికారి నరసింహామూర్తి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్పందనలో 93 ఫిర్యాదులు

విజయవాడ స్పోర్ట్స్: పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనలో 93 మంది బాధితుల నుంచి డీసీపీ వి.అజిత ఫిర్యాదులు స్వీకరించారు. నగదు లావాదేవీలపై 21, కుటుంబ కలహాలపై 18, ఆస్తి వివాదాలపై 12, మోసాలపై 10, ఇతర సమస్యలపై 32 మంది ఫిర్యాదులు అందజేశారు. బాధితులతో మాట్లాడిన అనంతరం ఫిర్యాదులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ అధికారులకు డీసీపీ ఆదేశించారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



గొబ్బెమ్మలు పెడుతున్న విద్యార్థినులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పద్మజరాణి అన్నారు. దుర్గాపురం శ్రీచైతన్య పాఠశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు సంక్రాంతి విశిష్టతను తెలియజేశారు. విద్యార్థులు భోగి మంటలు వేసి, రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలు పెట్టారు. అలాగే చిన్నారులకు భోగిపండ్లు పోశారు. విద్యార్థులు సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈజీఎం మురళీకృష్ణ, నరేంద్ర, గోపాల్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.